నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
సోమవారం, తెలంగాణ
18 ఆగస్టు 2025


# గణేష్ నవరాత్రోత్సవాలకు తప్పనిసరి అనుమతులు తీసుకోవాలి

## గణేష్ నవరాత్రోత్సవాలకు తప్పనిసరి అనుమతులు తీసుకోవాలి

**గుండాల, ఆగస్టు 17(నినాదం):** గుండాల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ మండప నిర్వాహకులు సమావేశంలో గణేష్ నవరాత్రులు జరుపుకునే మండపాలు ఏర్పాటు చేసుకునేవారు భక్తులు పోలీస్ అనుమతి తీసుకోవాలని డీజే లకు అనుమతి లేదని, కావున గణేష్ మండపాల నిర్వాహకులు పోలీస్ వారికి సహకరించి భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలని.మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈ సమాచారంతో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని గుండాల సీఐ యల్. రవీందర్ తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

**గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమ నిబంధనలు..**

1.గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే.
2.ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.
3.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి.
4.గణేష్ మండపాలు ప్రజా రవాణాకు, ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి.
5.మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి.
6.మండపాల కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి.



7.సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి.
8.మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేను ఏర్పాటు చేయరాదు.
9.గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి.
10.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేయాలి.
11.గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకరమైన నృత్యాలు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం.
12.విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు.
13.అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు, వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు




**ఖమ్మం, ఆగస్టు 17(నినాదం):** నూతన వధూవరులను బి ఆర్ ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ఆదివారం ఖమ్మం ఎస్ఆర్ కన్వెన్షన్ నందు తోట ప్రసాద్ కుమార్తె భవ్య–వంశీ వివాహా నిచ్చయతాంబూలం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వదువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్ కూరాకుల వలరాజు, కిరణ్,జానీ, రామోజీ పాల్గొన్నారు.

## బీజీకేఎస్ నిజామాబాద్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 17 (నినాదం) :** భారతీయ గ్రామీణ కర్మాచారి సంగ్ నిజామాబాద్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నగరంలోని ప్రగతినగర్ లో గల మాదవ నిలయంలో బీజీకేఎస్ నిజామాబాద్ డివిజన్ మొదటి మహాసభ జరిగింది. తెలంగాణ బీఎంఎస్ గ్రూప్ సి కార్యదర్శి లక్ష్మీనారాయణ, అధ్యక్షులు కిషోర్, అసిస్టెంట్ సర్కిల్ కార్యదర్శి లింబాద్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, డివిజన్ సెక్రటరి సాయారెడ్డి, జీడీఎస్ సెక్రటరి వినయ్ సుధీర్, జిల్లా అధ్యక్షులు స్వామికుమార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజామాబాద్ డివిజన్ నూతన అధ్యక్షులుగా చంద్రశేఖర్, కార్యదర్శిగా వేణుగోపాల్, కోశాధికారిగా దేవరాజులను, ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ఖమ్మం, ఆగస్టు 17(నినాదం):** నూతన వధూవరులును బిఆర్ఎస్ నాయకులు ఆశీర్వదించారు. ఆదివారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాధపాలెం మండలం వి.వి. పాలెం గ్రామంలో వర్దేబోయిన రఘునాథం, సత్యవతి దంపతుల ప్రధమ కుమారుడు సునీల్ కుమార్ %ఓ/శీ% జాహ్నవి వివాహం జరిగింది.ఈ పెండ్లి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ పిఏ చిరుమామిళ్ల రవి కిరణ్ , మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అలాగే ఖమ్మం టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు వారి సతీమణి (కార్పొరేటర్) శ్రీవిద్య మరియు కూరాకుల వలరాజుగారు (కార్పొరేటర్) పాల్గొని నూతన దంపతులను ఆశ్వీరదించారు .. అలాగే గ్రామ శాఖ ముఖ్యులు.. ప్రముఖులు.. పెద్దలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక పట్టివేత



**కొడంగల్, ఆగస్టు 17 (నినాదం):** బొంరాస్ పేట్ మండలం లోని మహంతిపూర్ గ్రామానికి చెందిన అంజిలయ్య, శ్రీకాంత్ లు ఆదివారం అక్రమంగా తరలిస్తున్న ఇసుకను బొంరాస్ పేట్ పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా ఇసుక ట్రాక్టర్ లను బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్ కి తీసుకెళ్లి,డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బాలవెంకటరమణ తెలిపారు.

## హలో ముదిరాజ్ ఛలో కొడంగల్



**కొడంగల్,ఆగస్టు 17(నినాదం):** ఈనెల 20 న కోడంగల్ పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి, అంబేద్కర్ కూడలి వరకు జరిగే ర్యాలీ కార్యక్రమానికి ముదిరాజ్ లు తరలిరావాలని హలో ముదిరాజ్–ఛలో కొడంగల్ అనే నినాదం తో నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.ర్యాలీ అనంతరం స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్ ల వాటా, మరియు గెలుపుకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మడిగెశ్రీనివాస్ ముదిరాజ్, బొంబాయి రాములు ముదిరాజ్, శివరాజ్ ముదిరాజ్, చంద్రబాబు ముదిరాజ్, హన్మంతు ముదిరాజ్, ఆశన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రామావాత్ చెన్ననాయక్ పాత్ర చిరస్మరణీయం



**మహేశ్వరం, ఆగస్టు17 (నినాదం):** మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన నాయకుడు రామావాత్ చెన్న నాయక్ పాత్ర చిరస్మరణీయమని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్, మాజీ సర్పంచ్ రామావాత్ తులసి రామ్ నాయక్, రామావాత్ శంకర్ నాయక్ కొనియాడారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల మైసిగండి ఆవరణలో రామావాత్ చెన్న నాయక్ ప్రథమ వర్ధంతివేడుకలను పురస్కరించుకుని రామావాత్ ధర్మానాయక్, బుజ్జా నాయక్, శంకర్ నాయక్, రాజు, రాథోడ్ శ్రీను, సభావత్ రాందాస్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సభావత్ వినోద్ కుమార్, శ్రీను డీలర్, స్వామి నాథ్, పాండు నాయక్, రామావాత్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... రామావాత్ చెన్న నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జవహర్ లాల్ నాయక్ స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కీసర పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం

### గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి



**కీసర, ఆగస్టు 17, (నినాదం):** రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రాబోయే గణేశ్ ఉత్సవం2025 సందర్భంగా కీసరా పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి కీసర పోలీస్ స్టేషన్ సి ఐ ఏ. అంజనేయులు అధ్యక్షత వహించారు. ఆయనతో పాటు ఆయా విభాగాల సబ్ ఇన్‌స్పెక్టర్లు కూడా పాల్గొన్నారు. కీసర మండల పరిధిలోని గ్రామ పెద్దలు, అన్ని సమాజాలకు చెందిన యువత ఈ సమావేశంలో పాల్గొన్నారు. సుమారు 200 మంది ఈ శాంతి కమిటీ సమావేశానికి హాజరై, రాబోయే ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించడానికి తమ విలువైన సూచనలు పంచుకున్నారు.

## శేరికి సిపిఐ మహాసభల ఆహ్వానం



**కూకట్‌పల్లి, ఆగస్టు 17 (నినాదం) :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు మెదక్ జిల్లా గాజులరామారం, కుత్బుల్లాపూర్‌లోని మహారాజా గార్డెన్‌లో ఈ నెల 19 నుంచి 22 వరకు జరగనున్నాయి. ఈ మహాసభలకు ఆహ్వాన కార్యక్రమం లో భాగంగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, శేరి సతీష్ రెడ్డిని కే బి హెచ్ పి కాలనీలోని ఆయన కార్యాలయంలో ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణ, వివిధ వర్గాల సమస్యలపై మహాసభల్లో విస్తృత చర్చ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రానికి దిశానిర్దేశం చేసే కీలక తీర్మానాలు ఈ మహాసభల ద్వారా వెలువడనున్నాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల నాయకులు, ప్రతినిధులు మహాసభలకు హాజరై చర్చలకు తోడ్పాటు అందించాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యేసు రత్నం, శేరి సతీష్ రెడ్డి మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# పార్టీ మారితే మాట్లాడిన మాటలన్నీ మారిపోతాయా...

- కేసీఆర్‌కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గులాంగిరి మానుకో
- బీఎస్పీలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు గుర్తు తెచ్చుకో
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కర్ణాకర్




**భీమదేవరపల్లి ఆగస్టు 17 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో దళిత ఉద్యమాలను వంచించి దొరల గడిల దగ్గర కాపలా కుక్కలాగా చేరి దొర ఏది ఆదేశిస్తే అది మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఖబర్దార్ అని కాంగ్రెస్ పార్టీ నాయకు డు పచ్చునూరి కరుణాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోమాట్లాడుతూ బీఎస్పీ రాష్ట్ర నాయకునిగా గత కెసిఆర్ ప్రభుత్వ పాలనలోని పేపర్ లీకేజీ, ఫోన్ ట్యాపింగ్, తదితర అంశాలపై గతంలో మాట్లాడిన మాటలకు, ఇప్పుడు మాట్లాడుతున్న మాటలకు తేడా గమనించుకోవాలని అన్నారు. ఐపీఎస్ ఆఫీసర్గా వి ఆర్ ఎస్ తీసుకున్న ప్రవీణ్ కుమార్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలలో ఉన్న గౌరవాన్ని తగ్గించుకోవద్దని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కాంగ్రెస్ బిజెపిలో బాంబులు పెట్టి కూల్చారని ఆరోపణలు చేస్తున్న ఎన్నికల ముందు ఈ విషయం తెలియదా, తెలిస్తే ఎందుకు దాచిపెట్టారని అన్నారు. బిస్కెట్లకు ఆశపడి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే చైతన్యవంతులైన తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని, ఇటువంటి వ్యాఖ్యలకు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు. బహుజన నాయకుడిగా రాజకీయ ప్రవేశం చేసి ఏనుగు మీద ప్రగతిభవన్లోకి వస్తానని మాట్లాడి,ఈరోజు దొర గడీల ముందు కాపలా కాస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ రాజకీయ చదరంగంలో పావుగా మరి బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా చేరి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి మళ్లీ కేసీఆర్ ను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన ప్రవీణ్ కుమార్, అలా జరగకపోవడంతో బహుజన నాయకుడిగా కప్పుకున్న ముసుకుని తీసేసి తిరిగి టిఆర్ఎస్ పార్టీ, కోవర్టుగా దొరకడిలా కాపలాధారుడిగా ఉద్యోగం చేస్తున్నావని ఎద్దేవ చేశారు. రాజకీయాలలో ఏ నాయకుడైన మాట్లాడిన మాటలు కట్టుబడి ఉంటాడు కానీ, నువ్వు మాత్రం గతంలో మాట్లాడిన మాటలకి ఇప్పుడు మాట్లాడుతున్న మాటలకి పొంతన లేకుండా మాట్లాడుతూ తెలంగాణ సమాజంలో ఒక రిటైర్డ్ ఐపీఎస్ అధికారిగా మీకున్న గౌరవాన్ని దిగదార్చుకోవద్దని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్ళీ మళ్ళీ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని వెంటనే తెలంగాణ ప్రజలకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి



**దమ్మపేట, ఆగస్టు 17(నినాదం):** మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో జరిగిన పోలగాని వారి రిసెప్షన్ వేడుకల్లో స్థానిక కాంగ్రెస్ మండల నాయకులు, తెలంగాణ ఉద్యమ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడకం రాజేష్, పాలమూరు కామేశ్వరరావు, మారగాని నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులకు ఆశీర్వాదం



**దమ్మపేట, ఆగస్టు 17 (నినాదం):** అన్నపురెడ్డిపల్లి మండలం రాజపురం గ్రామంలో రిటైర్డ్ సిఐ జెన్నారెడ్డి నరసింహారెడ్డి మనవరాలి రిసెప్షన్ వేడు కలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు సోయం వీరభద్రం లక్ష్మీ దంపతులు పాల్గోని ధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి



**దమ్మపేట, ఆగస్టు 17(నినాదం):** సత్తుపల్లి లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్లో కొత్తగూడెం డిఆర్డిఏ పిడి నల్లబోతుల రవి కుమారుడి రిసెప్షన్ వేడుకలో మాజీ జెడ్పిటిసి, జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బజ్జూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.